విడిపత్రిక అణాన్నర.　　　　　　　　　　　　Reg. No. 1118.

ఆంధ్రపత్రిక

3159/6

Founder : K, NAGESWARA RAO

VOL 30.　ANDHRA PATRIKA,　MADRAS.　TUESDAY, 18-1-1944　No. 243

ఆంధ్రులకు ప్రత్యేక రేడియో స్టేషను

తక్షణనిర్మాణానికి ప్రభుత్వం పూనుకోవాలి

అంతవరకూ మద్రాస్ కేంద్రంలో ప్రాధాన్యం ఇవ్వాలి

ప్రభుత్వానికి ఆంధ్రప్రజల విజ్ఞప్తి

"మద్రాస్ రేడియో కేంద్రంలో ఆంధ్రులకు ప్రస్తుతం ఉచితమైన ఆదరణ లభించడంలేదు. ప్రత్యేక రేడియోస్టేషన్ నిర్మాణం జరిగితే గాని నేటి అన్యాయాలు పూర్తిగా తొలగజాలవు. కాని అంతవరకూ మద్రాస్ రేడియోలో ఆంధ్రులకు ప్రత్యేకప్రాధాన్యం ఇవ్వాలి."

ఈ ప్రకారంగా ఆంధ్రదేశంలో పలు పట్టణములలో సంక్రాంతిపండుగనాడు తెలుగు ప్రజానీకం బహిరంగసభల జేసి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినవి.

అనేకసభలలో ఆంధ్రుల కనీసకోర్కెల వివరణ జరిగింది. వాటిని తీర్చుటకు శ్రద్ధ వహించవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు చేసినారు.

బెజవాడ ప్రముఖుల విజ్ఞప్తి

జనవరి 16:

బెజవాడ రేడియో లైసెన్సుదారులసంఘం యాజమాన్యమున క్లబ్‌పార్కులో రిటైర్డు జిల్లా కలెక్టరు రావుబహద్దూరు లక్కరాజు లక్కరాజుపంతులుగారి అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో "మద్రాస్ రేడియో, ఆంధ్రులు" "ఆంధ్రులకు ప్రత్యేక రేడియో కేంద్రనిర్మాణం" గురించి పురప్రముఖులు పలువురు ప్రసంగించిన పిమ్మట ఇందు విషయమై ఆంధ్రమహాసభవారు గావించిన తీర్మానమును పునరుద్ఘాటించుచూ తీర్మానం చేయబడింది.

రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం, జనవరి 16:

నిన్న నవ్యకళాసమితి యాజమాన్యమున జరిగిన బహిరంగ సభలో మద్రాస్ రేడియో కేంద్రంలో ఆంధ్రులకు తగినంత ఆదరణ లేకుండా వుందనీ, ఆంధ్ర పండితులకూ, గాయకులకూ, ఆంధ్రకళలకూ అన్యాయం జరుగుతూ వుందనీ, ప్రత్యేక ఆంధ్రరేడియో కేంద్రం ఏర్పడితేగాని ప్రయోజనం లేదనీ, అంతవరకూ మద్రాస్ స్టేషనులో ఆంధ్రుల కెక్కువ ప్రాధాన్యం ఇవ్వాలనీ ప్రభుత్వమును కోరుతూ తీర్మానం చేశారు. సభకు కొర్లపాటి సర్వేశలింగంగారు అధ్యక్షత వహించారు.

శ్రీ కౌముదీ సమితివారు 13 వ తేదీన గౌతమీ గ్రంథాలయంలో సమావేశమై "మద్రాస్ బ్రాడ్‌కాస్టింగ్ స్టేషను ఆంధ్రులకు ప్రత్యేకించుట ప్రభుత్వంవారి విధ్యుక్త ధర్మం" అని తీర్మానం చేసినారు. సభకు వాళం కృష్ణరావుగారు అధ్యక్షత వహించారు.

నూజివీడు

సంక్రాంతినాడు ప్రారంభమైన త్యాగరాజారాధనోత్సవములు 15 వ తేదీతో ముగిసినవి. ఆనాడు సనాతనధర్మ ప్రచారకులగు చెరుకుపల్లి బుచ్చిరామయ్యగారు త్యాగరాజు జీవితవిశేషముల గుర్తించి ఉపన్యసించినారు. అనంతరం మద్రాస్ రేడియో స్టేషన్ ఆంధ్రులకే ప్రత్యేకించి ఉంచవలెనంటూ ఆంధ్రమహాసభవారి తీర్మానమును బలపరుస్తూ తీర్మానించారు.

రావికమతం గ్రామంలో యువజనసంఘ ఆధ్వర్యాన, ఆదూరి రంగారావుగారి అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో ఆంధ్రులకు ప్రత్యేక రేడియో స్టేషన్ నిర్మాణము గురించిన తీర్మానం చేయబడింది.

పోలీసులపై తిరుగబాటు

కోడిపందెముల కోలాహలంలో ప్రజల సాహసం

ఏలూరు ప్రాంతంలో 'సంక్రాంతి సందడి'

ఏలూరు, జనవరి 16:

ఇచటికి 38 మైళ్ల దూరంలో వున్న [illegible]లో సంక్రాంతి పండుగ సందర్భంలో నిన్నటిదినం కోడిపందెములు వేయుచున్న వారిని అరెస్టు చేయుటకు పోలీసువారు ప్రయత్నించారు. అయితే అక్కడచేరిన గుంపు పోలీసువారిపై తిరగబడి కొట్టడానికి ప్రయత్నించారనీ, అంతట రక్షకభటులు ఆత్మరక్షణకు తుపాకులు పేల్చిరనీ తెలుస్తూవుంది.

ఈ సంగతి తెలిసిన సబ్‌డివిజనల్ మేజిస్ట్రేటు రావుసాహెబ్ పాపరాజు పంతులుగారు రిజర్వు పోలీసులతోనే ఉదయం ఆ గ్రామం వెళ్లినారని తెలుస్తూ ఉంది.

మూడువారాల్లో లక్షజర్మన్లు హతులైనారు

వినిట్సావద్ద భీకరసంగ్రామం

సోవియట్ విజృంభణ : జర్మన్ అధికారప్రకటన

మాస్కో, జనవరి 17:

కీవురంగంలోని దక్షిణభాగంలో మంచు గడ్డలతో కప్పబడియున్న నిరువు భూముల వీాద యుద్ధ మతితీవ్రముగా జరుగుచున్నది. నెమిరోవునుండి ఉమానువరకు విస్తరించిన 70 మైళ్ల యుద్ధరంగములో ఉభయపక్షముల సేనలు ఘోరముగా పోరాడుచున్నవి. వినిట్సాకు తూర్పుగా జరుగుచున్న యుద్ధము అతిదారుణముగా నున్నది. క్రిస్మసు సెలవులు మొదలు గత 3 వారాలలో జరిగిన పోరాటమందు 1,10,000 మంది జర్మనులు ఈ యూక్రేనురంగములో మరణించారు. గత 3 దినాలలో మరొక 10,000 మంది మరణించిరి. ఈ జననాశనం జర్మను సేనాధికారులకే భీకరంగా ఉంది. యింకా తమ సైన్యాన్ని రణరంగములో నిలువబెట్టి నాశనమైనా చేసుకోవాలి, లేకా [illegible] పారిపోవాలి. జర్మనులకు ఇంకో గత్యంతరం లేదు.

కెర్చి ద్వీపకల్పమునకు యీశాన్యంగాను, కిరోవోగ్రాడుకు వాయవ్యంగాను ఉత్తర రష్యాలో లెకెట్స్కు పడమరగా రష్యనుల ధాటి ఎక్కువగా నున్నదని జర్మను ప్రభుత్వం నేడు ప్రకటించినది. లెనిన్గ్రాడుకు దక్షిణంగాను క్రానిస్టాడుకు దక్షిణంగాను కూడా రష్యనులు తీవ్రంగా దండయాత్ర సాగించుచున్నారని ఆ ప్రకటనలో కలదు.

ఒడెస్సానుంచి వార్సాకుపోయే రైలు మార్గమును సమీపించుటకు రష్యనుసేనలు జర్మనుసేన హతమగుచున్నది. ఉత్తర రష్యాలోని రైల్వేజంక్షనగు నోవోసోకోల్నికి అనుపట్టణమును రష్యనులు పట్టుకొనుటకై రెండు వైపులనుంచి ఆవరిస్తున్నారు.

నోవోగ్రాడు వాలింస్కవద్ద రష్యను సేనలు రోవ్నో ప్రాంతంలోని టూచిను అనే ముఖ్యపట్టణమును ఆక్రమించెను. రోవ్నోకు 20 మైళ్లు యీశాన్యంగా టూచిను కలదు.

నిన్నటిదినం అన్ని రంగాలలోను 39 జర్మను విమానాలు, 116 జర్మను టాంకులు నాశనమైనవి. కిసెలివిచి అను పట్టణమును కూడా రష్యనులు ఆక్రమించిరి.



ఆంగ్లో-జర్మన్‌పెద్దల రహస్య సమావేశం

రష్యాపత్రికవార్త నిజంకాదని బ్రిటిష్ ప్రకటన

లండన్, జనవరి 17:

హెర్ వాన్ రిబ్బెన్‌ట్రాప్ గారికిని బ్రిటిషు ప్రముఖులకును యిటీవల ఒకరహస్య సమావేశం జరిగినట్లు ప్రావ్దాపత్రికలో ప్రకటితమైన వార్తలో [illegible] విదేశాంగ కార్యాలయ ప్రకటన [illegible] చున్నది. ఆ కథలో ఏమాత్రం సత్యంలేదు.

మిత్రపక్షాలలో ఆశ్చర్యము, అవిశ్వాసము కలిగెను. రష్యను ప్రజలుకూడా యీవార్త విని విస్మయము చెందిరి. ఈ వార్త సత్యాసత్యములు తెలిసికొనుటకు కైరోయందలి బ్రిటిషు పత్రికా రచయితలకు పలుమారులతో యీదినం టెలిఫోను సంభాషణలు జరిగెను.

పశ్చిమరంగానికి సన్నాహాలు

ఈసెను హోవరుగారి ధైర్యోత్సాహం

లండన్, జనవరి 17:

ద్వితీయ యుద్ధరంగమునకు సర్వసేనాపతిగా నియమితులైన జనరలు యీసెనుహోవరుగారు తమ ఉద్యోగాధికారమును స్వీకరించిరి. నేడు లండనులో యుద్ధవార్తా విలేఖరులతో సంభాషిస్తూ యిలా అన్నారు:

ఇంతవరకున్నూ జరిగిన నాందీప్రస్తావన దివ్యంగా ఉంది. స్కార్న్‌హార్స్టు అనే పెద్ద జర్మను యుద్ధనావ నాశనమైనది. బిస్కేసముద్రంలో మన మిత్రవిమానాలు మూడు జర్మను డెస్ట్రాయరు నావలను ముంచివేసెను. అందువల్ల జర్మనుల యుద్ధసామర్థ్యవకాశము క్షీణించినది. ఇంగ్లాండులో దేశమధ్యంలో సైనికశాఖవారు చేయవలసిన సన్నాహములను ఏర్పాటులను ఎండనక వాననక చేస్తున్నారు. ఇకముందు జరుగవలసిన అయిరోపాఖండదండయాత్రకు సర్వం సిద్ధమగుచున్నది. జర్మనీవీాదకు మన విమానాలు వెళ్లి తీవ్రంగా బాంబులు వేసి వచ్చుచున్నవి.

ఇటలీలో పోరాడుచున్న మిత్రసేనలు అక్కడ పని తుదముట్టేవరకూ పోరాటము సాగించుచునే యుండును. అచటి సేనలు మరొకతావుకు పోవు. సాగింపబోయే ద్వితీయరంగ యుద్ధమునకు సమర్థులైన బ్రిటిషు సేనానులు అమెరికను సేనానులు సిద్ధమైయున్నారు. మాంటుగామెరీ సేనాని మున్నగు యితర సేనానులు లండనుకు వచ్చారు. వారిని కలిసికొని మాట్లాడుతున్నారు.

గుంటూరు పౌరుల హెచ్చరిక

ఆంధ్రులకు తక్షణం ప్రత్యేక రేడియో స్టేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వమును కోరుటకై 15 వ తేదీని ఇచట బహిరంగసభ జరిగింది. పర్వతనేని వీరయ్య చౌదరిగారు ఈ విషయమై ప్రసంగించారు. ఉపన్యాసాల యనంతరం రేడియో స్టేషన్ గురించి ఆంధ్ర మహాసభవారు గావించిన తీర్మానాన్ని బలపరుస్తూ తీర్మానించారు.

మదనపల్లి పౌరులకోర్కె

మదనపల్లి, జనవరి 15:—

ఆంధ్రులకు ప్రత్యేకముగ రేడియోస్టేషను కావలెననీ, మద్రాసుస్టేషను ఆంధ్రులకే ప్రత్యేకించవలెననీ; ఆంధ్రజిల్లాలకు ప్రత్యేకపు బడ్జెట్ అవసరమనీ మద్రాసు ప్రభుత్వమును కోరుతూ నిన్నటిదినం మదనపల్లి తాలూకా ఆంధ్రమహాసభవారి యాజమాన్యమున శ్రీ నాతి రాధాకృష్ణయ్యశ్రేష్ఠిగారి అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో ఏకగ్రీవముగ తీర్మానింపబడెను. తీర్మానములపై శ్రీయుతులు ఎం. వి. పాపన్నగుప్త, టి.వి. సుబ్బారావు, మూకం నగసింహులుశ్రేష్ఠి, ఓలేటి వేంకటకృష్ణయ్యశ్రేష్ఠిగా ర్లుపన్యసించిరి.

మంత్రిపేట సభ

జనవరి 14 వ తేదీ సాయంత్రం 5 గం॥కు శ్రీ [illegible] సమితి ఆధ్వర్యమున ఆంధ్ర రేడియో శ్రోతలసభ శ్రీ యర్రమిల్లి జగన్నాథశాస్త్రిగారి అధ్యక్షతను జరిగినది. ఆ సభలో "మద్రాసుకు రాజధానిలో తమిళులకు తిరుచునాపల్లి బ్రాడ్కాస్టింగు (రేడియో) స్టేషన్ ప్రత్యేకింపబడియున్నది. గాన మద్రాసు స్టేషన్ ఆంధ్రులకు ప్రత్యేకించుట ప్రభుత్వ విధ్యుక్తధర్మం" అన్న తీర్మానమును సభవారు ఏకగ్రీవంగా ఆమోదించినారు.

రాయల్ ఇండియన్ నేవీ

ఈసర్వీసులో దిగువ తెలిపిన ఉద్యోగములు ఖాళీగానున్నవి:

	ప్రారంభజీతం.	విద్యార్హత.	వయస్సు.
కమ్యూనికేషన్ బ్రాంచి(సిగ్నల్సు)	రు. 60	6-వ ఫారం	17½నుంచి 24 సం॥
రైటరు ...	రు. 60	,,	17½నుంచి 26 సం॥
సీమెన్ ...	రు. 40	4-వ ఫారం	17½నుంచి 24 సం॥
స్టోకర్లు ...	రు. 40	,,	,,

అలవెన్సులు:—భోజనము, దుస్తులు, ఉనికి వసతులు ఉచితము.

పూర్వానుభవం అక్కర లేదు.

యితర వివరాలకు వ్రాయుకొనుడు:

అసిస్టెంటు రెక్రూటింగు ఆఫీసరు,

బెంగుళూరు, కోయంబత్తూరు, తిరుచ్చిరాపల్లి, నెల్లూరు, బళ్లారి, కన్ననూరు, మంగుళూరు, బెజవాడ, కడప, మధుర, విశాఖపట్టణం.

రష్యా అంగీకరిస్తే అమెరికా మధ్యవర్తిత్వం

పోలెండ్-రష్యా తగాదా : కార్డెల్‌హల్ ప్రకటన

పోలిష్ ప్రభుత్వంతో రాజీలేదని సోవియట్ నిర్ణయం

వాషింగ్‌టన్, జనవరి 17:

పోలెండు-రష్యా వివాదమును పరిష్కరించుటకు అమెరికా సంయుక్తరాష్ట్రముల ప్రభుత్వం మధ్యవర్తిత్వం వహించుటకు పూనుకొనుచున్నదని అమెరికా విదేశాంగ కార్యదర్శియగు కార్డెలు హల్లుగారు నేడు ప్రకటించిరి. ఈ విషయం రష్యా ప్రభుత్వమునకు తెలియజేసితిమనికూడా వెల్లడించిరి. పోలెండు రష్యాలకు తిరిగి సామరస్యమేర్పడగలదనిరి.

రష్యా ప్రభుత్వం ఈమధ్యవర్తిత్వమునకు అంగీకరించుచున్నదో లేదో రష్యా ప్రభుత్వ మింకను ప్రత్యుత్తర మొసంగలేదనికూడా కార్డెలు హల్లుగారు అన్నారు.

పోలెండు ప్రభుత్వధోరణి

లండను, జనవరి 17:

లండనులోని స్వతంత్ర పోలెండు ప్రభుత్వం జనవరి 14 తేదీని చేసిన ప్రకటనకు రష్యా ప్రభుత్వ మొసంగిన ప్రత్యుత్తరములోని అంశములున్నూ ఆ జవాబు ధోరణియున్నూ ఏమీ బాగాలేవని స్వతంత్ర పోలెండు ప్రభుత్వవర్గమువారు అనుకొనుచున్నారు. మిత్రమండలిలో చేరిన రాజ్యాల అయికమత్యమునకు భంగము కలుగకుండుటకై పోలెండు తనకు సాధ్యమైనంతవరకు యీ విషయంలో సమాధాన పద్ధతినే అవలంబించుచున్నది. కాని రష్యా ప్రభుత్వ ధోరణి తదనుకూలంగా పోలెండు మంత్రివర్గానికి కన్పించుటలేదు. అందువల్ల అమెరికా యింగ్లాండులతో పోలెండు ముమ్మందుగా సంప్రతింప గోరుచున్నది.

పోలిషు ప్రభుత్వానికి రష్యాజవాబు

మాస్కో, జనవరి 17:

జనవరి 15 తేదీని పోలెండు ప్రభుత్వం చేసిన ప్రకటనకు రష్యాప్రభుత్వం యీ క్రిందిరీతిగా ప్రత్యుత్తర మిచ్చినది:—

పోలెండులో ఏభాగం మాత్రమే పోలెండు ప్రభుత్వంక్రింద ఉండవలెనో ఏ భాగం రష్యాలో చేరవలెనో పూర్వమొకప్పుడు గీతగీయబడి యుండెను. అది కర్జను సరిహద్దుగీత యనబడుచున్నది. ఆ కర్జను గీతననుసరించిన విభజనను పోలెండుప్రభుత్వం పరిగణించినట్లుగా కన్పించుటలేదు. కాబట్టి కర్జను గీతననుసరించిన విభజనను పోలెండు ప్రభుత్వం నిరాకరించినట్లుగా భావింపవలసియున్నది.

పోలెండు రాయబారి రష్యాలోలేరు. పోలెండుకు రష్యాకు రాయబారులద్వారా పరస్పర వ్యవహార సంబంధం విడిపోయింది. కనుక అట్టి పోలెండుతో రష్యాప్రభుత్వం యీ సరిహద్దు విభజన విషయములో ప్రతినిధులద్వారా సంప్రతింపులు సాగించుటకు అవకాశములేదు. పోలెండుతో రాయబార సంబంధం రష్యాకు విడిపోవుట పోలెండు [illegible] వల్లనే పోలెండుతో రష్యాకు రాయబార సంబంధం లేకుండా పోయింది.

పైజెప్పినసందర్భ పరిస్థితులలో రష్యాతో సౌమ్యంగా సఖ్యతగా ఉండడానికి పోలెండు ప్రభుత్వం సంకల్పించుట లేదనేఅభిప్రాయం రష్యాకు కలుగుచున్నది.

ధాన్యం కంట్రోలు తహశీల్దార్ కేసు

సెషన్సుకోర్టులో బెయిలు నిరాకరణ

చిత్తూరు, జనవరి 17:—

లంచములు తీసుకుంటున్నాడను నేరం క్రింద పదిరోజులక్రితం అరెస్టుకాబడి రిమాండులో వున్న ధాన్యం కంట్రోలు తహశీల్దారు పాపయ్యనాయుడుగారి తరఫున సెషన్సుకోర్టులో బెయిలు పిటీషను దాఖలు చేయబడెను.

ప్రాసిక్యూషన్ వారు బెయిలుపిటీషన్‌కు ఆక్షేపణ తెలిపిరి. ఇరుపక్షములవాదములను విన్న తరువాత సెషన్సుజడ్జీ న్యూకాంగారు ముద్దాయిని విడివిడ ముద్దాయికిన్ని ప్రాసిక్యూషన్‌కున్నూ కష్టస్థితి ఏర్పడుననియు, ప్రాసిక్యూషన్‌వారు నేడో రేపో చార్జిషీటు దాఖలుచేయనున్నామని చెప్పుచున్నారు గనుక ప్రకృతమును ఎట్టి నిర్ధారణయున్నూ చేయుటకు వీలులేకయున్నదని" బెయిలు పిటీషన్‌ను త్రోసివేసిరి. (స్వ. వి.)

కీ॥ శే॥ అనఘా త్రిపురసుందర రావుగారు

[illegible]

కమ్యూనిస్టులపై కేసు

బెజవాడ కొట్లాటల పరిణామం

బెజవాడ, జనవరి 16:

గవర్నర్ పేటలో 13 వ తేదీన జరిగిన కొట్లాట (పూర్తివివరాలు 15 వ తేదీ ఆంధ్రపత్రికలో ప్రకటింపబడినవి.) సందర్భంలో కమ్యూనిస్టుపార్టీసభ్యులను యార్లగడ్డ వెంకటకృష్ణయ్య, చంద్ర రాజేశ్వరరావు, బొమ్మారెడ్డి సత్యనారాయణ, కొసరాజు శ్రీరాములు, కొండపల్లి సత్యనారాయణ, వీరమాచనేని ప్రసాదరావుగారలపై ఇండియను పీనల్‌కోడు 323 సెక్షను క్రిందనూ, దెబ్బలు తగిలినవారిలో గంగిరెడ్డి సత్యనారాయణ, బుడుమూరి, అప్పలస్వామి, గొట్టిపాటి కృష్ణమూర్తిగారలపై [illegible] 160 సెక్షన్ క్రింద కేసులు [illegible] చున్నారు. (స్వ. వి.)

ప్రజల జీవితప్రమాణం హెచ్చించాలి

బ్రిటిష్, అమెరికన్ ఆర్థికవిధానాల లక్ష్యం

యుద్ధానంతర చలామణి విధానంపై

ఆర్థికసభ్యుని ప్రకటన

యుద్ధానంతర పునర్నిర్మాణ కమిటీ సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 17:

ఆర్థికశాఖసభ్యులను సర్ జర్మి రెయిస్‌మెన్‌గారు యుద్ధానంతర చలామణి విధానమునుగూర్చి జనరల్ పాలసీ కమిటీలో (యుద్ధానంతర పునర్నిర్మాణము) చర్చ ప్రారంభించుచు యిట్లు చెప్పిరి:—

ద్రవ్య చలామణి విషయమై అమెరికా, బ్రిటనులు తయారుచేసిన విధానములపై ప్రభుత్వమువారు తమ అభిప్రాయముల నింకను నిర్వచింపలేదు. త్వరలో నిర్వచింపవలసి వచ్చును గనుక యిప్పుడే చర్చ జరుగవలెనని మేము కోరితిమి. ఇందు విషయమై మిత్రమండలిలో చేరియున్న యితర దేశము లేవిధముగా నిర్ణయములుచేయునో ఆవిధముగానే భారతదేశము గూడ నిర్ణయములు చేయడునను ఊహపై ఈచర్చలు జరుగును.

అంతర్జాతీయ "మానిటరీ యూనియను"

ఈ స్కీముల ఉద్దేశ్యము స్పష్టముగానే యున్నది. వివిధజాతులవారు ఒకరు యింకొకరి కీయ్యవలసిన ద్రవ్యమును చెల్లించు పద్ధతుల విషయమై సలహాలొసంగుట, వివిధ దేశముల కొనుగోలు శక్తిని హెచ్చించుట, చలామణి విషయమున విషమస్థితు లేర్పడకుండచేయుట, అంతర్జాతీయ వాణిజ్యమును పెంపొందించి, ప్రజలజీవిత ప్రమాణమును హెచ్చించుట ఈ స్కీముల ఉద్దేశ్యమై యున్నది. స్వతంత్రముగా మారకపురేట్లను మార్చుహక్కు నవి తగ్గించు చున్నవి. అవసరమైనప్పుడు వివిధ దేశములవారు అంతర్జాతీయ కంట్రోలును, సలహాను అంగీకరింపవలెనని అవి కోరుచున్నవి.

స్టర్లింగు నిలువలు

స్టర్లింగు నిలువలను కూడబెట్టినది ఒక్క భారతదేశము మాత్రమేగాదు. ద॥ అమెరికా దేశములు కొన్ని న్యూయార్కులోను, లండనులోను చాల ద్రవ్యము నిలువజేసియున్నవి. క్రమమైన పద్ధతిలో ఈ నిలువలను ఖర్చుపెట్టుటకు యేదో ఒక పద్ధతి నవలంబింపవలెననుట స్పష్టము. నిలువయున్న ద్రవ్యము చాల విశేషముగా నున్నది. జాగ్రత్తగా ఈ ద్రవ్యమును ఖర్చుపెట్టనిచో మారకపురేట్లు, 'ట్రాన్సుఫరు'కు జరుగు యేర్పాట్లు తారుమారగును. యుద్ధవ్యవస్థనుండి శాంతి వ్యవస్థకు మారుసమయమున నేర్పడు చిక్కులతోబాటు ఈ చిక్కులనుగూడ మనమెదుర్కొనవలసివచ్చును. ఇందు విషయమై ఒక అంతర్జాతీయ సంస్థయున్నను, ఉండకపోయినను కొన్ని చిక్కులు కలుగును. ఈ విషయమును మీారు విచారింపవలెనని కోరుచున్నాను.

సర్. జ్వాలా ప్రసాద్ శ్రీ వాస్తవా ఉపన్యాసము

జనసామాన్యముయొక్క పరిస్థితులను అభివృద్ధిచేయుటయే యుద్ధానంతర పునర్నిర్మాణముయొక్క ముఖ్యోద్దేశ్యమని జనరల్ పాలిసీకమిటీలో నుపన్యసించుచు సర్. జ్వాలాప్రసాదు శ్రీ వాస్తవాగారు చెప్పిరి. ఈ ఉద్దేశ్యమును నెరవేర్చుటకిదివరకు గైకొనబడిన చర్యలను ఆయన వివరించిరి.

స్పెయినుకు బ్రిటను ఆధిక్షేపణ

లండను, జనవరి 17:

రాయిటరు రాజ్యాంగవిలేఖరి యిట్లు తెలుపుచున్నాడు:— మాడ్రిడ్ యందలి బ్రిటిషు రాయబారి సర్ శామ్యూలు హోరుగారు స్పెయిను విదేశాంగ మంత్రి కౌంటు జార్డానిగారిని గత శనివారం చూచి,

స్పెయినునుండి బ్రిటనుకు దిగుమతి చేయబడ్డ నారింజపెట్టెలలో బైనుబాంబులు ఉండిన దాని విషయమై అధిక్షేపణ తెలిపిరని యిక్కడ దూతిగా తెలిసినది. నారింజపండ్ల పెట్టెలలో బాంబులు వుండిన సందర్భములగూర్చి బ్రిటిషు విచారణ ఫలితము తెలిసినమీాదట యీ అధిక్షేపణ మళ్లీ గ్రువపరుచబడుననియు తెలుస్తున్నది.

సైకిలు టైరు, ట్యూబు ధరలు

ఇండియా ప్రభుత్వంవారు 5-వ మార్చి 1943, 6-వ ఆగష్టు 1943 తేదీలుగల నెంబరు యస్.యస్./135 ప్రకటన ద్వారా సైకిలు టైర్లను, ట్యూబులను అమ్మవలసిన గరిష్ఠ ధరలను నిర్ణయించారు. ఆ ధరల వివరం ఈ క్రింద ఉదహరించబడినది.

	కవర్లు				ట్యూబులు	
	వైర తీగ వేసినది 1కి		బీడెడ్ ఎడ్జి 1కి			
	రు.	అ.	రు.	అ.	రు.	అ.
1వ గ్రేడు						
1. బేట్సు డన్‌లప్						
2. ఫైర్‌స్టోన్ హైస్పీడ్						
3. గుడ్‌ఇయర్ ఎ. డబ్ల్యు. టి. హెచ్‌వై డ్యూటీ	4	4	5		2	4
4. ఇండియా సూపర్						
2వ గ్రేడు						
1. డన్‌లప్ కేంబ్రిడ్జి						
2. గుడ్‌ఇయర్ పాత్ ఫైండర్	3	4	...		...	
3. ఇండియా సిగ్నల్						
3వ గ్రేడు						
1. రాయల్ దర్బారు						
2. రాకెట్	2	12	3	8		
3. స్టెర్లింగ్						
యుద్ధ గ్రేడు						
1. డన్‌లప్						
2. ఫైర్‌స్టోన్						
3. గుడ్‌ఇయర్	...		...		2	0
4. ఇండియా						

ఈ క్రింది పేర్కొనబడిన ఉత్పత్తిదారుల బ్రాంచి ఆఫీసులలో మాకు సమీాపమందున్న ఆఫీసులలో, అథరైజు చేయబడిన స్టాకిస్టుల వద్దను అడిగితెలియవచ్చును. సైకిలు ట్యూబులు టైర్లు కంట్రోలు ధరలకు లభించకపోవడం అసాధ్యం అయినట్లయితే ఆ విషయాన్ని కంట్రోలర్ ఆఫ్ సప్లైస్, డిపార్టుమెంట్ ఆఫ్ సప్లై, న్యూఢిల్లీకి తెలియజేయాలి.

డి డన్‌లప్ రబ్బరు కంపెనీ (ఇండియా) లిమిటెడ్.

ఫైర్‌స్టోన్ టైర్ అండ్ రబ్బరు కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్.

డి గుడ్ ఇయర్ టైర్ అండ్ రబ్బరు కంపెనీ (ఇండియా) లిమిటెడ్.

ఇండియా టైర్ అండ్ రబ్బరు కంపెనీ (ఇండియా) లిమిటెడ్.

క్రొత్త సైకిలు టైర్లు, ట్యూబులు పొందడానికి బదులుక్రింద పనికిరాని టైర్లను ట్యూబులను ఇచ్చే పద్ధతి ప్రస్తుతం అవసరంలేదు.

స్వార్గ ళా ర్థ ము



శ్రీ తొన్నలగడ్డ మల్లపరాజుగారు 1944 సం॥ జనవరి 10 వ తేదీన ఉదయం 8-30 గంటలకు అకస్మాత్తుగా హృదయచలన మాగిపోయి, తమ 61 వ ఏట మచిలీపట్టణములో దివంగతులైరి. వీరు 1883 వ సం॥ ఫిబ్రవరిలో తూర్పుగోదావరిజిల్లాలో జననమందిరి. ఉన్నతమైన విద్యార్థిదశను గడిపి ఎల్. ఇ. ఇంజనీరింగు శాఖలో ప్రవేశించిరి. పది సంవత్సరములపైగా జిల్లాబోర్డు ఇంజనీరుగా పనిచేసి, 1938 సం॥లో ఉద్యోగమునుంచి విరమించిరి. వీరు ఏపదవియందుండినను తమ క్రింది ఉద్యోగులకు, ప్రజానీకమునకు ఆదర్శముగా నుండిరి. వారెల్లరు మల్లపరాజుగారి ఉత్తమాదేశముల ననుసరించి నడచుకొనిరి. వీరు తమ ధర్మమును నిర్వర్తించుటలో న్యాయమార్గమునే అనుసరించుచు, మిక్కిలి శ్రమపడి పనిచేయువారని, ప్రతిదినము చెప్పేవారని ప్రజలంత ఎరుగుదురు. వీరు పని చేసినచోట్లలో ప్రజలు అభివృద్ధిజెంది సక్రమముగా నుండుటకు వీరే ముఖ్యకారకులైయుండిరి.

వీరికి విద్యావ్యాసంగమున్న మంచి అభిరుచి. సంస్కృతము, తెలుగు, ఇంగ్లీషులలో వీరికి మంచి పాండిత్యము గలదు. ఈమధ్యనే జేన్ ఆస్టిన్ వ్రాసిన "ప్రైడ్ అండ్ ప్రెజుడైస్" "Pride and Prejudice" అను నవలను తెనిగించిరి. రత్నముఖవంటి కొన్ని తెలుగుపద్యాలనుకూడా వ్రాసిరి. ఖగోళశాస్త్రము, జ్యోతిశ్శాస్త్రములలో వీరికి మంచి ప్రవేశము గలదు. ముఖ్యంగా పురాణములనుండి, వేదముల నుండి విషయములను అలవోకగా వివరించి చెప్పుటలో శ్రోతలకానందమును గూర్చెడివారు. తెలుగుజిల్లాలలో ప్రజాదరణను బడసిన కొద్దిమందిలో వీరొకరు.

వారితో పరిచయం చేసుకొనుట వారిని ప్రేమించుటయే యగును. శాంతము, ఔదార్యము, దయ, వారికి ప్రీతి. వారి యుక్తి, శక్తిసామర్థ్యాలు సాటిలేనివి. భారతమాత యొక్క పుత్రరత్నాలలో వీరొకరు. సౌజన్యం, సుహృద్భావములవల్ల పరిచయుల హృదయములందు వారు గౌరవనీయమైన స్థలం మాత్ర మింపగలిగిరి. వారి దొక అపూర్వమైన ముఖ శ్రీవిశేషము. ఆ చిరునవ్వు, నిష్కాపట్యము, ఆ తేజస్సు, దయ, వాక్కులు, వారి పరిచయ భాగ్యమును పొందినవారెల్లరు మరచిపోరు చిరస్థాయిగా మానసములందు స్మరించుకొనెదరు. వారిఆత్మకు శాంతి కల్గుగాక.

ఆయిల్ ఎక్స్‌పెల్లర్లు కావలెను

రెండు సెకండ్‌హ్యాండ్ ఆయిల్ ఎక్స్‌పెల్లర్స్, ఫిల్టర్ ప్రెస్, బాయిలర్ తో గాని బాయిలర్ లేకుండా గాని కావలెను. పూర్తి వివరములు తక్కువ ధర తెలియజేయుచు యింగ్లీషులో వ్రాయుడు. బాక్సు నెం. 75 రు C/O ఆంధ్రపత్రిక, మద్రాసు.

ప్ర క ట న

1943 మద్రాసు సిల్కు కంట్రోలు ఆర్డరులోని 3 (7) క్లాజు క్రింద జారీచేయబడినది.

కొల్లేగల్, గవర్నమెంటు సెంట్రల్ సిల్కు డిపోలో వున్న ముడి పట్టు 24-1-44 తేదీ నాడును విక్రయించబడును. ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభించు, బహిరంగ వేలములో అమ్మబడును. అమ్మకపు షరతులు, అమ్మబడు సిల్కు మొత్తము కొల్లేగల్, సెరికల్చరల్ ఎక్స్‌పర్టుగారికి వ్రాసి తెలుసుకొనవచ్చును.

ఎ. ఖలీలి,
కంట్రోలరు,
(డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ & కామర్సు, మద్రాస్)

శ్రీ సత్యనారాయణదాసుగారు

విశాఖపట్నం జిల్లా మాడుగుల నుండి వచ్చేసిన శ్రీ సత్యనారాయణదాసుగారు 16-1-44 తేదీ త్యాగరాయనగరులో శ్రీ యస్. రాజగోపాలనాయుడు గారింట హరికథాసంకీర్తనం జరిపిరి. దక్షిణయు. యస్. కృష్ణస్వామినాయుడు గారు (అధ్యక్షులు). దక్షిణయు. సత్యనారాయణ నాయుడుగారు, వే. నిత్యయ్యనాయుడుగారు ప్రభృతులు విచ్చేసి అనుభవించి దాసుగారి సత్కార్యములను పొగడుచు సంతోషించిరి.

కుష్ఠు, బొల్లి వగైరా
మేహపుపుండ్లు, సెగ, వాయువ్యాధులకు గ్యారంటి చికిత్స: వ్యాధులను తెలుపుడు.
జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో.
(రిజిష్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

అన్ని సెగలకు
(మందుల సోర్సులింగ్)

గంటల పంచాంగం

స్వభాను సం॥ పుష్య బ॥ నవమి 1944 సం॥ జనవరి 19 బుధవారం
బ॥ న తె 6-13 స్వాతి రా 11-17 వర్జ్యం తె 5-5 ల 6-43 కు.

బ॥ దశమి జనవరి 20 గురువారం
దశమి తె 6-1 విశా రా 11-49 వర్జ్యం రా 3-56 ల 5-31 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ పుష్య బ॥ అష్టమి
మంగళవారము

వాణిజ్య శృంఖలాలు

సంగ్రామము ముగింపు ఇంకను దూరముగనే యున్నను, సముద్ర రవాణాలకు ప్రమాదములు తగ్గుటచే, బ్రిటను-అమెరికాలపుడే తమ తమ విదేశీయ వాణిజ్యముల నభివృద్ధిపరచుకొనుటకు పోటీపడుచున్నవి. అమెరికా ప్రభుత్వమిందుకుగాను, అనువుకవులుపద్ధతిని కొంతవరకు తగ్గించి, ఇంతవరకును ఆయుధసామగ్రిని తయారు చేయుచున్న పరిశ్రమల కొన్నిటిని ప్రజల కుపయోగించు వస్తువుల తయారు చేయుటకు అపుడే మార్చివేసినది. ఇంతవరకును యుద్ధకార్యములకు వినియోగింపబడుచున్న నౌకలలో కొన్నిటిని వాణిజ్యకార్యములకు వినియోగింప నిశ్చయించినది. ఇట్టి వాణిజ్యాభిలాషతో బయలుదేరిన అమెరికను వర్తకులకు బ్రిటిషు సామ్రాజ్య దేశములలో — అందు ముఖ్యముగ భారతదేశమున - తమ నెదుర్కొనుచున్న చలామణీ ప్రతిబంధకములు, అమెరికనువర్తకులకు అసంతృప్తిని కల్గించి తీవ్రవిమర్శలకు కారణ మగుటయం దాశ్చర్యము లేదు.

ఒక్క అమెరికాకే గాదు; ఈ దేశపు విదేశీయ లావాదేవీలపట్ల బ్రిటిషు ప్రభుత్వము అనుసరించుచున్న 'స్టర్లింగునిలువల' పద్ధతి, భారతీయులకు గూడ చాల అసంతృప్తిని కల్గించుచున్నది. ఈ పద్ధతి క్రింద, బ్రిటిషు ప్రభుత్వపు తాఖీదుల ననుసరించి, భారత ప్రభుత్వము సంగ్రామమారంభమైన కొలది కాలములకే భారతీయులకు అమెరికాయందుగల డాలరు నాణెములలోగల పెట్టుబడులను, ఆస్తులను అన్నిటిని నిర్బంధముగ తీసుకొనినది; భారతదేశము ప్రతివత్సరము అమెరికానుండి దిగుమతి చేసుకొనుచున్న సరకుకంటె చాల ఎక్కువ సరకు ఎగుమతి చేయుచున్నది. ఇందుకుగాను అమెరికానుండి రావలసిన డాలరు నాణెములను గూడ ప్రభుత్వమే వైశ్వ మొనర్చుకొనుచున్నది. భారత ప్రభుత్వము నాణీ విధముగ సేకరించిన డాలరు చలామణీనంతను ఆంగ్ల ప్రభుత్వమునకప్పగించి, దానికి బదులు బ్రిటిషు ప్రభుత్వపు స్టర్లింగు చలామణీని పుచ్చుకొని, ఆ మొత్తమును ఇంగ్లాండునందే నిలువచేయుచున్నారు. కావలసి,— భారతదేశమునకితర దేశములనుండి రావలసియున్నను బ్రిటిషు ప్రభుత్వపు చేతులలోనికే చేరుచున్నది. బ్రిటిషు ప్రభుత్వమిపుడు మొత్తములను భారతదేశమునకు తన ఖాతాలో స్టర్లింగు చలామణీయందు నిలువ జమ పుచున్నది. ఈ విధముగ బ్రిటను భారతదేశమున కిపుడింకను ఇవ్వవలసిన మొత్తము 1100 కోట్ల పౌనుల వరకు న్నది. తమ కురావలసిన సొమ్మునంతను ఈ విధముగ ఒక్క ఆ సామ్రాజ్యనే పెట్టుబడి చేయుట అన్యాయమని మరియు, క్రమముగ ఆ సామ్రాజ్యనే పెట్టుబడిచేయుట అనిష్టము; అందుచే అమెరికా మొదలగు నేల్వేరు దేశములలో ఆ యా దేశముల చలామణీలో నిలువచేయవలెననియు భారతీయులు మొదటి నుండియు తెలుపుచుండిరి.

బ్రిటిషు చలామణీలో నీటుల నిలువ చేయుటవలన (1) ఈ మొత్తమును తీర్చవలసివచ్చినపుడు బ్రిటను కష్టపడు ననియు, (2) భారతీయులు తమకు వీలైన దేశములనుండి సరకుల దిగుమతి చేసుకొనుటకు వీలుండ దనియు, భారతీయుల ఆక్షేపణాలు.

ఆ యాక్షేపణాలు ఇపుడు నిజమైనవి. అమెరికా వర్తకులీ దేశమునకు కొన్ని వస్తువుల దిగుమతి చేయదలచిరి. అవి అవసరమైనవని భావించి, భారతీయ వర్తకులు వానిని దిగుమతి చేసుకొన గోరుచున్నారు. కాని ఈ దిగుమతులకు డాలరు నాణెములలో సొమ్ము చెల్లించవలసి వచ్చినపుడు భారతదేశపు సొమ్మును తమ గుప్పిటయందుంచుకొనియున్న బ్రిటిషు ప్రభుత్వము వద్దకు వెళ్లవలసివచ్చుచున్నది. తామిపుడు డాలరు నాణెములలో సొమ్మును చెల్లించ వీలులేదని బ్రిటిషు ప్రభుత్వము కొన్ని సందర్భములలో తెలుపుచున్నది. మరికొన్ని సందర్భములలో దిగుమతులకే అనుమతిని నిరాకరించుచున్నది. ఈ విధముగ, బ్రిటిషు ప్రభుత్వపు అనుమతిలేనిదే భారతీయులు విదేశములనుండి సరకుల కొనుటగాని, విదేశీయులీ దేశమునకు సరకుల విక్రయించి నగదు పొందగల్గుటగాని దుస్సాధ్యమగుచున్నది. అమెరికా వర్తకుల కిది కంటకముగ దోచుటయందు అసహజమేదియు లేదు.

ఇంతియగాదు, భారతదేశపు సొమ్ము నీ విధముగ నాంగ్లదేశపు చలామణీలో నిలువజేయుటవలన, ఆ మొత్తమును తిరిగి రాబట్టుకొనుట గూడ దుర్ఘటము గావచ్చును. బ్రిటిషు అర్థశాస్త్రవేత్తలపుడే, ఇంత మొత్తమును తీర్చుటెట్లని ప్రశ్నించుచున్నారు. దీనిని తిరిగి భారతదేశమునకు ఇచ్చుట "ఉచితముగ నిచ్చుట" యనియు, అది దుస్సాధ్యమనియు, బ్రిటిషు పత్రికలు కొన్ని వ్రాయుచున్నవి. ఒకవేళ, బ్రిటిషు ప్రభుత్వమీ సొమ్మును తిరిగి ఇచ్చినను, వస్తురూపమున నిచ్చును గాని నగదు రూపమున నియ్యదు. అందుకుగాను, బ్రిటను తనంత దానుగ నీయగల వస్తువులను— బ్రిటిషు పరిశ్రమల సౌకర్యమునుబట్టి—వారొసగినపుడు భారతీయు లంగీకరింపవలెనేగాని, తమకు కావలసినపుడు, కావలసిన వస్తువుల సప్లయిచేయవలసినదని అడుగుటకు వీలులేదు. అందుచే, అధమము ఈ మొత్తము తీరువరకైనను భారతీయులు బ్రిటిషు దేశమునుండి వస్తువుల దిగుమతి చేసుకొనుచు, బ్రిటిషు వాణిజ్య దాస్యశృంఖలములబడియుండవలసి వచ్చును. సంగ్రామానంతరము, భారతదేశము తన పరిశ్రమల త్వరితముగ నభివృద్ధిపరచుకొనుటకును, ఇతరదేశములతో స్వతంత్రముగ వాణిజ్య సంబంధముల పెంపొందించుకొనుటకును ఇది చాల ప్రతిబంధకము.

అర్జంటినాలో భూకంపం

శాన్‌జాన్ పట్టణంలో నిన్న రాత్రి తీవ్రముగా భూకంపం సంభవించినది. శాన్‌జాన్‌లో భూకంపంవల్ల దాదాపు 5880 పౌనుల ఆస్తి నష్టమైనది.

రాజమండ్రి మున్సిపాల్టీ 'అసాధారణ' సమావేశం

సభను నిలుపుదలచేయ సభ్యుల ఆతురత

రాజమహేంద్రవరం, జనవరి 16:

"అనేక ముఖ్యమైన విషయాలు ఉన్నాయి. బడ్జెటును ఆమోదించాలి. ఈ పని వెంటనే జరగాలి అని ప్రభుత్వం నుంచి ఉత్తరువులు వచ్చినాయ్." అని కమీషనరు వర్మానెడ్డిగారు విజ్ఞప్తిచేస్తూ ఉన్నా, సమావేశాన్ని వాయిదావేయడానికి మునిసిపల్ సంఘంవారు తీర్మానించి సమావేశం ప్రారంభం కాగానే ముగించివేసినారు.

నిన్న సాయంకాలం మ్యూజియంహాల్లో చైర్మన్ రా॥ సా॥ చుక్కా అప్పలస్వామి రెడ్డిగారి అధ్యక్షతను మునిసిపల్ సంఘసభ సమావేశ మయింది. వెంటనే సభను నిలుపుదల చేయవలసిందని ఎర్రా పార్థసారథిగారొక తీర్మానాన్ని ప్రతిపాదించారు. డా॥ రవ్వాప్రగడ సుబ్బారామయ్య, ఊండవిల్లి శంకర కోటీశ్వరరావుగార్లు బలపరిచారు.

అడ్జర్ను చేయవద్దని కమీషనర్‌గారు, రా॥ అప్పలస్వామిగారు కోరారు.

సభ అడ్జర్ను అయిందని చెప్పి చెయిర్మన్‌గారు వెళ్లిపోయారు. (స్వ. వి.)

మచిలీపట్నంలో కట్టెలు లేవు!

సరకుతోట ఆసాములకు కలెక్టరు యుత్తరువులు

(స్వకీయవిలేఖరి)
మచిలీపట్నం, జనవరి 18:—

గత 4 దినములనుండియు మచిలీపట్నంలో ప్రజలకు ఇంటి వినియోగానికి కట్టెలు లేవు. దహనసంస్కారములకుకూడా కట్టెలు లభించడంలేదు. వెంటనే కట్టెల డిపోలకు కట్టెలు సప్లయి చేయించవలసినదని ప్రజలు కలెక్టరుకు మహజరు పెట్టుకొన్నారు. ఈ కష్టపరిస్థితులలో వండుకొనుటకు కట్టెలులేక కొందరు జనులు తిండిలేక యున్నారు. కలెక్టరు ఉత్తరువులు జారీ చేసినప్పటికీ సరకుతోటల ఆసాములు లక్ష్యంచేయకుండా ఉన్నారు. పరిస్థితులు దారుణంగా ఉన్నాయి.

తుంగభద్రానదిలో ఆకస్మిక దుర్మరణం

7 గురు స్త్రీలు యిద్దరు బాలురు మరణించిరి

కర్నూలు, జనవరి 18:—

ఆ మొన్నటిదినం తుంగభద్రానదిని దాటుచుండగా ఆకస్మికముగా కొందరు ప్రమాదవశమున మరణించియుండిరి. ఆ విషయమైన వివరము లిట్లు తెలియుచున్నది. హైదరాబాదు రాష్ట్రంలో చేరిన బసవాపురం గ్రామములో సినెమా ప్రదర్శన చూచుకొనివచ్చి తిరిగి వచ్చుచున్న 12 మంది ఒక ఎద్దుబండిలో ఎక్కి వచ్చుచుండిరి. దారిలో తుంగభద్రానదిని దాటుచుండగా వర్షాకాలంలో ఎద్దు బెదరి నీరు లోతుగాఉన్న చోటికి బండిని యీడ్చుకొనిపోయెను. బండిలోనుచున్న నాగయ్యయనువ్యాడు, మహబూబునియనువ్యాడు, 10 సంవత్సరముల బాలుడు రాజయ్యయనువ్వాడు ఒడ్డునకు యీదుకొనివచ్చిరి. వారుమాత్రమే బ్రతికిరి. 7గురు స్త్రీలున్నూ, ఇద్దరు బాలురున్నూ మరణించిరి. చనిపోయిన 7 గురు స్త్రీలున్నూ 25 సం॥ల వయస్సుకు లోపువారే. కర్నూలు పోలీసువారు దర్యాప్తుచేసిరి. చనిపోయినవారిలో 7 శవములు దొరికినవి. ఆ శవములను వారి బంధువులకు ఒప్పజెప్పిరి.

కరువుబత్తెముల హెచ్చించాలి

హిందూకాలేజీ హైస్కూలు ఉపాధ్యాయుల కోర్కె

హిందూకాలేజీ హైస్కూలు ఉపాధ్యాయుల సంఘ సమావేశం 16 వ తేదీన కమిటీ సభ్యుల ఇండ్లకు వెళ్లి తమ కోర్కె విడిస్తూ న్నారు. వారిచ్చుచున్న "కరువుబత్తెము" చాల తక్కువనియూ, మద్రాసుప్రభుత్వంవారు నిర్ణయించినప్రకారం ఇప్పించవలసిందని కోరినారు. కమిటీసభ్యులు ఈ విషయమై ఆలోచించెదమని చెప్పినారు.

పొగాకుపరిశోధనకేంద్రం

ఇండియా ప్రభుత్వంవారు గుంటూరులో స్థాపింప సంకల్పించిన పొగాకు పరిశోధనకేంద్రమునకు అవసరమైనవిద్యున్మంతులను ఆచెప్పేట్లు నియమించుతారని తెలుస్తూ ఉంది. ఈ స్కీముకు ఇండియా ప్రభుత్వం 10 లక్షల రూపాయలను వ్యయపరచ నున్నారు.

కట్టెల రేషనింగు త్వరగ రావాలి

మేయరు సివిక సంఘ తీర్మానం

మదరాసు, జనవరి 18:—

నిన్న సాయంకాలం మేయరు కార్యాలయమునందు మేయరు డా॥ నియంతోల్గారి అధ్యక్షతను జరిగిన సివిక అసోసియేషను సభలో మదరాసు నగరంలో కట్టెల రేషనింగు త్వరలో అమలు జరపాలని ప్రభుత్వమును కోరుచు తీర్మానించుబడెను.

టి. చెంగల్వరాయ చెట్టిగారు తీర్మానం ప్రతిపాదించుచు రేషనింగు ఆలస్యమగుట యెంత కాలమునుండో జరుగుచున్నదని యింకను ప్రభుత్వంవారు ఎట్టి ఉపాయమును చేయలేదనియూ, వచ్చిన కట్టెల సరకులో నూటికి 60 వంతు మాత్రమే సప్లయి చేసి, ఏ. ఆర్. పి., మిలిటరీకి యిచ్చేస్తున్నారనియూ, సాధారణంగా ఉండే డిపోలకు సరకు లేదనియూ, రోజుకి 20 వాగనులు స్త్రీ డిపోలవారే పనిచేసి తెప్పించుకో గలరనియు, తెలిపిరి.

మేయరు ముందుగ మాట్లాడుచు కట్టెల విషయమున ప్రజలు చాల యిక్కట్టులు పడుచుండుట తాను స్వయంగా చూచితిననియూ, తాను మరికొందరు కార్పొరేషను సభ్యులు రేపు గవర్నరుగారిని చూచి యీ విషయమున విన్నవింతుమనియు తెలిపిరి.

రాజలచోట్ల సరకు కొందరు దాచుకొన్నారని ఎం. ఎస్. సుబ్రహ్మణ్యయ్యరు గారు తెలిపిరి.

రాత్రి చూచిన బండ్లకొద్ది కర్రలు ఎక్కడికో పోతూవుంటాయని కృష్ణయ్యరుగారు తెలిపిరి.

కలక్టరు డేగా రుపన్యసిస్తు రేషనింగు స్కీము ప్రభుత్వంవారి ఆలోచనలో నుందనియూ, 266 వాగనుల సరకు రావలసి యుండగా జనవరి 15 వరకు 50 వాగనులు మాత్రం వచ్చిన వనియు తెలిపిరి.

రేషనింగు వచ్చినాక ప్రతి కట్టెల దుకాణానికి సప్లయి చేసి సరఫరా చేయించాలని గ. రంగయ్యనాయుడుగారు కోరిరి.

మరికొందరు సభ్యులు మాట్లాడినాక తీర్మానం ఏకగ్రీవంగా అంగీకరించబడెను.

కట్టెలు లేవు భోజనం లేదు

కందస్వామి దేవాలయం చేరువ నొక హోటలులో "కర్రలు లేవు కనుక భోజనం లేదు" అని తమలోనికి వ్రాసి ప్రకటించబడెను.

కొన్ని వారాలక్రింద మాంబళంలో నొక పెద్ద హోటలునందు కర్రలు సమయానికి రాక ఉదయం యిడ్లీసప్లయి లేకుండెను.

మామిడిపూడి వెంకట రంగయ్యగారు

ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉత్తరువు

గుంటూరు, జనవరి 16:

"జనవరి 10 వ తేదీనుంచీ వీరాగు విరామము పొందుటకు రిటైరు అవుతున్నారు" అని శ్రీ మామిడిపూడి వెంకట రంగయ్యగారికి ఆంధ్ర విశ్వవిద్యాలయంవారు తెలిపినారు.

అసలు మొదటి ఉత్తరువు ననుసరించి 7 వ తేదీనే వీరు విరమించవలసి యున్నది. కాని ఆక్టింగ్ వైస్ ఛాన్సలర్ గారు ఆ గడువును 10 వ తేదీ వరకూ పెంచినారు.

మరో సంవత్సరంపర్యంతం వెన వృద్ధ్యాగ్ కాలపరిమితిని ఎక్కువ చేయుమని వెంకటరంగయ్యగారు కోరియుండినారనీ, అందువల్ల విశ్వవిద్యాలయపరిషత్తువారు నిబంధనల ననుసరించి ఎనగా వీరిని విరమింప చేయవలసి వచ్చిందనీ అంటున్నారు.

శ్రీ వెంకట రంగయ్యగారు విశ్వవిద్యాపరిషత్ కార్యాలకు చేసిన సేవను ప్రశంసించుచు ఒక తీర్మానం సమావేశంలో జరిగిందట.

విశ్వవిద్యాలయ లోకమున వెంకట రంగయ్యగారికి గొప్ప పేరుప్రతిష్ఠలుగలవు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని ఉపాధ్యాయులు, విద్యార్థులు కూడా ఎంతో ఆత్మీయతతో గౌరవ మర్యాదలుకలిగి ప్రవర్తించేవారు. (స్వ. వి.)

స్వాతంత్ర్య దినోత్సవం

బెంగుళూరులో నిషేధం

బెంగుళూరు, జనవరి 17:—

కాంగ్రెసువారు నిర్ణయించిన స్వాతంత్ర్య దినోత్సవం జనవరి 26 వ తేదీన జరుపరాదనియు, విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగులు ఈ దినమున సభలు ఉత్సవములు జరుపరాదని మైసూరు ప్రభుత్వము ప్రకటించి ఉత్తరువు జారీ చేయబడెను. ఈ ఉత్తరువు జనవరి 16 నుండి అమలులోకి వచ్చెను. ఉల్లంఘించినవారికి 3 సం॥ల ఖైదు జరిమానా విధింపబడును.

రాజప్రతినిధి- నాయకులసమావేశము

జిన్నాను కలిసికొనవచ్చును

బొంబాయి, జనవరి 17:—

బెంగాలు మున్నగు రాష్ట్రములలో ఆహారధాన్యముల సేకరణమును, పంపకమును సమగ్రమగు ప్లానులు రచించుట చేతను, కలకత్తాలో రేషనింగు ప్రారంభింపబడినందుటచేతను యికమీద వైస్రాయి ప్రభువు భారత రాజకీయస్థితి విషయమై శ్రద్ధవహించుచునని చెప్పుచున్నారు.

రేపటినుండియు రాజప్రతినిధి కొన్ని రాష్ట్రములలో పర్యటనము గావించి కాంగ్రెసుతో సంబంధములేని నాయకులతో రాజకీయ స్థితిగతుల విషయమై చర్చించునని తెలియుచున్నది. ఈ వారములో రాజప్రతినిధి లక్నోలో సర్ తేజబహద్దూర్ సప్రూగారితో మాట్లాడును. రాబోవు సోమవారము యిక్కడ జిన్నా, జయకరు మున్నగు నాయకులతో సంభాషణలు జరుపును.

ఫిబ్రవరి 17 వ తేదీ ఢిల్లీలో ప్రారంభమగు కేంద్రభారత శాసనసభలో రాజప్రతినిధి రాజకీయ పరిస్థితులనుగూర్చి విపులముగా ముచ్చటింపవచ్చునని తెలియుచున్నది.

బరోడామహారాజు వివాహ సంచలనం

బరోడా మహారాజు ప్రతాపసింగు గైక్వారుగారు, పిఠాపురం మహారాజాగారి 3 వ కుమార్తెను వివాహమాడినవార్త యిటీవల ప్రకటింపబడినది. అతనికి 36 సం॥లు. 1919లోయిపుడున్న పట్టమహిషి, శాంతాదేవి గారిని వివాహమాడిరి. వారికిపుడు 8గురు బిడ్డలు క్రొత్తభార్య 28 సం॥ల ఆంధ్రవనిత. అదివరకు పుదుక్కోట యువరాజాగారిని వివాహమాడి ఒక కుమారుని (11 సం॥ల యస్సు) కని వదిలి పెళ్ళి, విడాకులు పుచ్చుకొని మదరాసు సివిలుకోర్టులో పోరుహజారు అను పేరున, విడాకులుగా కొన్నపిదప, బొంబాయిలో బ్రహ్మమత సిద్ధాంతం ప్రకారం తిరిగి హిందూమతానికి మారినది.

బరోడా మహారాజుగారు, 1942 లోనే తమ సంస్థానంలో ఒకరికంటె యెక్కువమంది భార్యలను వివాహమాడుట నేరంగా నిర్ణయించుచు హిందూలా సవరించి శాసనం గావించిరి. వారే యిపుడిట్లు చేయుట తప్పనిది వాను సర్. వి. టి. కృష్ణమాచారిగారు, తదితర సంస్థానోద్యోగులు నిరసనం దెలిపిరనియు, మహారాణి శాంతాదేవి బ్రిటిషు ప్రభుత్వంవారికి విన్నవించి, మైనరు యువరాజు ఫతేసింగ్ పేరను పరిపాలనాధికారం వప్పగించవలసినదిగ గోరినట్లు తెలియుచున్నది. (ఇండియన్ ఎక్స్‌ప్రెస్)

అయ్యంకి కాల్పుల వివరాలు

14 వ తేదీన అయ్యంకివద్ద జరిగిన పోలీసు కాల్పుల సందర్భమున గాయములు తగిలినవారు 15 వ తేదీ బందరు ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకురాబడెను. తుపాకీగుండు కాలితొడలో దూరినదాన్ని తీయగా, నిన్నటి రోజున మరణించెను. కాల్పులవల్ల ముగ్గురికి దెబ్బలు తగిలెను. (స్వ. వి.)

50 జూదరుల అరెస్టు

బందరు, జనవరి 17:—

బెజవాడ తాలూకా మానికొండ గ్రామములో నిన్న సాయంకాలము జూదములు జరుగుచుండగా బెజవాడ పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరుగారు కంకిపాడు స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టరుగారు పోలీసు దళముతో జూదగులను ముట్టడివేసి, పందెములలో పెట్టిన రొక్కములను పట్టుకొని 50 జూదగులను అరెస్టుచేసిరి. (స్వ. వి.)

పారిశ్రామికాభివృద్ధికి 15 సం॥ల ప్లాను

దేశాదాయము 3 రెట్లు హెచ్చుటకు సూచనలు

బొంబాయి, జనవరి 17:

పలుకుబడికల భారత పారిశ్రామికులు కొందరు భారత పారిశ్రామికాభివృద్ధికై ఒక ప్రణాళిక తయారు చేసియున్నారు. ఈ ప్రణాళికను అమలుచేయుచో 15 సంవత్సరములలో భారతదేశప్రజల జీవితపరిస్థితులు సంపూర్ణముగా మారిపోవును. సర్ పురుషోత్తమదాసు ఠాకూరుదాసు, జే. ఆర్. డి. టాటా, జి. డి. బిర్లా, సర్ ఆర్దేషిర్ దలాల్, సర్ శ్రీరామ్, కస్తూరిభాయ్ లాల్‌భాయ్, ఏ. డి. ష్రాఫ్, డా॥ జాన్ మత్తయిగారల సంతకములతో ఒక ప్రణాళిక ప్రచురింపబడినది.

మదరాసు ధరలు

వేరుసెనగ

మదరాసు, జనవరి 18:—

(531 పా॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)

క్రొత్తరకం మెషిన్‌పప్పు		
,, ఆఫీసురకం	69-2-0	70-0-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌను గలది 1-కి చెక్కురకం	159-0-0	160-0-0
ఎక్స్‌పెల్లర్ సేల్సుటాక్సుతో సహా రూ.		165-0-0
కొంకాయనూనె 38 పౌను గల డబ్బా 1-కి		18-12-9
కొబ్బరి కాయలు (సిలోను రకం)		
,, 1100 కి రు	130-0-0	150-0-0
రెండోరకం కొచ్చిచేరి	95-0-0	105-0-0
ఆముదము (మిల్ డెలివరి) ఎక్స్‌పెల్లర్సు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌను గలది 1-వ రకం		212-0-0

చక్కెర

కాన్పూరు	45-15-3	47-1-0

బంగారు, వెండి

పవరను 1-కి (టోకు ధర)		49-6-6
పవరను 1-కి (చిల్లర ధర)		49-7-6
పెట్లా బంగారు తులం		71-8-0
గోల్డు మూసా తు 1-కి		71-2-0
సీమవెండి తులము 100-కి (రెడీ)		120-0-0
తులం వెండి 1-కి		1-4-0

లోహపుమార్కెటు

ఇనుము కమ్ములీలలు 1" రూ.		1-10-0
2" నుండి 3" పౌను 1-కి		1-0-0
3" నుండి 6" పౌను		1-0-0

గొప్ప ప్రారంభము

వెల్లింగ్టన్
(మౌంట్‌రోడ్)

జనవరి 21 శుక్రవారము
ఆతురతతో నిరీక్షించుచున్న

సర్దార్సు ప్రొడక్షన్
నమస్తే
(హిందీ)

రోజు సా॥ 6-30; రా॥ 9-30 కు
మ్యాటినీ: శుక్ర, శని, ఆదివారాలు
మధ్యాహ్నం 3-15 గం॥లకు
కాంప్లిమెంటరీలు, కన్సెషనులు పూర్తిగా రద్దుచేయబడినవి.

పాలసుగంధిలేహ్యం

నవామేహము, మేహపొడలు, మచ్చలు, చర్మ రోగములు, కీళ్లనొప్పులు మొదలగువాటిని ఖండించుటలో వజ్రాయుధం
20 తు॥ డబ్బి రు. 1-12-0. వి.పి. రు. 0-9-0.
పి. శి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేద సమాజం, పెదిరిపి, నెల్లూరుజిల్లా,
మదరాసు బ్రాంచి:—7, సేనుమొదలివీధి, జార్జిటౌన్, సెలెక్టు టాకీసు ఎదురుగ.

నేటి ఉత్తమ నాటికలు

వెల 1-0-0

నాటికలసంఘాలకి తెనుగులో ఇదే మొదటిది. అన్ని బుక్షాపులలోను దొరకును.
సంపాదకులు: శ్రీపాద గోపాలకృష్ణమూర్తి, ఎం. ఏ. గారు
తెనుగులో నేటివరకూ వచ్చిన తొమ్మిందుగురు రచయితల ఉత్తమనాటికల సంపుటము.
వలయువారు పబ్లిషర్సు సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాసేది.

నాన్‌కో

రబ్బర్ వర్క్సు, కోయంబత్తూరు.
ముందు జాగ్రత్త పడితే యెంతో ఆదా అవుతుంది.
మీ టైర్లు, ట్యూబులు మొదటి సారి బయటపడకముందే, సీమ్లింగునకు నాన్‌కో రబ్బర్ వర్క్సుకు పంపి జాగ్రత్త చేసుకోనండి.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7 Thambu Chetty Street, G.T. Madras.